## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి




3 లో


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 19 మే , 2024 | పేజీలు : 04


# ప్రశ్నించే గొంతుక మీ తీన్మార్ మల్లన్న



### నిరుద్యోగ సమస్యల కారణమైన మోదీ, కెసిఆర్

### పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలి

### ఎంఎల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఎంఎల్ఎ జిఎస్ఆర్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజా గొంతుక, నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై నిత్యం ప్రశ్నించే గొంతుక మీ తీన్మార్ మల్లన్న ను ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని ఖమ్మం, నల్ల గొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమావేశానికి తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలకు దీశ నిర్దేశం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో 18 బూతులలో 14,368 మంది ఓటర్లు ఉన్నారని, నియోజకవర్గంలో 90 శాతం ఓట్లు తీన్మార్ మల్లన్నకే పడే విధంగా కార్యకర్తలు కంకణ బద్ధులై సైనికుల్లా పనిచేయాలని అన్నారు. తెలంగాణలో పదేళ్లపాటు పాలించిన టిఆర్ఎస్ కేంద్రంలో బిజెపి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్, మోడీ కాదా అని ప్రశ్నించారు. ఎంతోమంది బిడ్డల చావుకు కారణమైన బిజెపి మళ్ళీ ప్రజలను మభ్య పెట్టడానికే నిరుద్యోగుల మోసం చేయడానికి మళ్లీ ఎన్నికల్లో వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగ ప్రకటన వేయకుండా మెగా డీఎస్సి వేస్తానని చెప్పి గ్రూప్ 1,2 పరీక్షల్లో పేపర్ లీకేజీలు చేసి టీఎస్పీఎస్ ద్వారా ఉద్యోగాలను అమ్ముకున్న దగా కోరు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతయుతంగా పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్రంలో 317 జీవో తెచ్చి ఉద్యోగులకు అన్యాయం చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ దని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరుగుతుందని, మెగా డీఎస్సీ ఉద్యోగాల ప్రకటన బదిలీలు ఏర్పాటు చేసి ఉద్యోగ నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తామని ఆదరించి నన్ను చట్ట సభల్లోకి పంపాలని తీన్మార్ మల్లన్న కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల కోఆర్డినేటర్ విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, చల్లూరి మధు, ఇస్లావత్ జీవన్, అప్పం కిషన్ ఎన్ఎస్ ఆర్ సంపత్ రావు, దెబ్బేట రమేష్, పిప్పాల రాజేందర్, దాట్ల శ్రీనివాస్, బట్టు కరుణాకర్ స్థానిక కౌన్సిలర్లు మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కన్నకూతురు హత్యకు కారకుడైన తండ్రి, సోదరుడు రిమాండ్



**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామశివారు వావిల్లకుంటతంటతండలో గత నెల ఎప్రిల్ 24 వతేదీన హనుమకొండలోని ఎస్టి హాస్టల్లో ఉంటూ కెడిసి డిగ్రీ కాలేజీలో బి ఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బానోతు శిరీషను 22 తన తండ్రి బానోతు నారాయణ వేసవి సెలవుల సంధర్భంగా కళాశాల నుండి ఇంటికి తీసుకువచ్చిన మరుసటి రోజున శిరీష తండ్రి నారాయణ,సోదరుడు అనిల్ శిరీష యొక్క ప్రేమవ్యవహారం తెలుసుకొని ఇంట్లో తోలి బలవంతంగా పురుగుల మందు తాగిచనిపోవాలని గదిలోవేసి గదికితాళం వేసివ్యవసాయ భావివద్దకు వెల్లగా ఆయువతి ఇంట్లో పురుగులమందుతాగి చావుబ్రతుకులతో కొట్టుమిట్టాడుతున్న శిరీషను చుట్టు ప్రక్కల వారుగమనించి కుటుంబసభ్యులకు తెలుపగా చికిత్సనిమిత్తం ఓప్రైవేట్ హాస్పిటల్ తరలించే క్రమంలో మార్గమధ్యలోనే మరణించగా శిరీష మ్రుత దేహాన్ని గుట్టుచప్పుడుకాకుండాసమాధి చేయగా కొంతమంది స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎసై హరిత 30 వతేదీన తహశీల్దార్ హెచ్ కోమి ఆద్వర్యంలో రిపోస్టు మార్టం నిర్వహించి మరణానికి గల కారణాలు సేకరించిన ఎసై హరిత మే 18 శనివారం రోజున కసాయి తండ్రి బానోతు నారాయణను ,సోదరుడు బానోతు అనిల్ ను అరెస్టుచేసి పరకాల జైలుకు తరలించినట్లు ఎసై హరిత తెలిపారు .కన్నకూతురు హత్యకు కారకుడైన కసాయి తండ్రిని సోదరుని రిమాండ్కు తరలించిన ఎసై హరిత.

# రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంస్థలకు 'టీజీ'గా ఉత్తర్వులు



### టీఎస్ బదులు టీజీ గా మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు పాటించాలి





**ప్రజాపక్షం/మహబూబాబాద్/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ననుసరించి టీఎస్కి బదులుగా టీజీ అని మార్చాలని ప్రభుత్వ శాఖల అధికారులు, పిఎస్యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లాల కలెక్టర్లు ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ గా సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పి డిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజిఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆయన సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫామ్ లు, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు అధికారులను ఆదేశించారు.

# లక్ష్యం ఏర్పర్చుకోండి విజయం వరిస్తుంది..



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** విద్యార్థుల జీవితంలో పదవ తరగతి,ఇంటర్మిడియట్ కీలకమని లక్ష్యం ఏర్పర్చుకోని ముందుకు సాగితే విజయం వరిస్తుందని అయిట రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్ విద్యార్థులకు సూచించారు.శనివారం పట్టణంలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో ఆయిట సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతి,ఇంటర్మిడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముస్లిం మైనారిటీ విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలతో పాటు క్యాష్ రివార్డులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎవరిపై ఆధారపడకుండా తమ కంటు ఒక్క లక్షాన్ని ఏర్పరచుకోని తల్లి దండ్రులకు,ఉపాధ్యాయులకు పేరును నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఇబ్రహీం, జుబేర్, నసిరుద్దీన్, అబ్దుల్ కుద్దూస్,కమాల్ తదితరులు పాల్గొన్నారు.

# నరకాన్ని తలపిస్తున్న నస్కల్ రోడ్డు



4 లో

## శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు గ్రామాలలో శానిటేషన్ తప్పకుండా చేయించాలని జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం మండలంలోని కన్నూరు గ్రామంలో పంచాయతీ అధికారి పర్యవేక్షించి సాలీవుడ్ వేస్ట్, సానిటేషన్, నర్సరీ పనితీరుపై సిబ్బందికి సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్, ప్రవీణ్, సౌమ్య పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పొన్నోజు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయంలో ఆరాధన మహోత్సవం వైభవోపేతంగా యజ్ఞ యాగాలు, ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వేద పండిత పురోహితుల సమక్షంలో వేద మంత్రోచ్చరణలతో ఈ ఉత్సవంగా జరుగగా వైశాఖ శుద్ధ దశమి రోజున వీరబ్రహ్మేంద్రస్వామి వారు సజీవంగా సమాధి కాగా భూ అంతర్భాగంలో తపోశక్తితో ఉండటం జరిగిందని ఆ రోజున ఆరాధన మహోత్సవంగా జరుపబడుతుందని పండిత పరోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారపెల్లి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, సామాజిక ఉద్యమకారుడు శీలం యాదగిరి, బీజేపీ రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహోత్సవాలలో గరుడ హోమం



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని దార్వకపేట గ్రామంలో శనివారం మూడవ రోజు శ్రీవేణుగోపాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహోత్సవాలను పురస్కరించుకోని ఆయల కమిటీ చైర్మన్ గంధం నరేందర్‌గుప్తా, వేదపండితులు ఆరుట్ల వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులు గరుడ హోమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బూర్గు సాంబయ్యగౌడ్, మోతె నరేందర్, గాండ్లోజు భాస్కరాచారీ, నంద్యాల సురేష్‌రెడ్డి, పాపని వేణు, గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, కాసర్ల శ్రీనివాస్, యాదగురి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలో విజయం బీఆర్ఎస్‌దే



**ప్రజాపక్షం/దామెర :** ఎమ్మెల్సీ ఎన్నికలు నిజానికి.. అబద్ధానికి మధ్య జరుగుతున్నాయని.. విజయం బీఆర్ఎస్‌దే అని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భయపడేది లేదని, పరకాల పాత్ర గొప్ప అమరుల పరకాల అని కొనియాడారు. శనివారం దామెర మండల కేంద్రంలో జరిగిన వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 56 క్రిమినల్ కేసులు ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు ఓటు వేస్తే రాష్ట్రంలో క్రిమినల్ పాలన వస్తుందన్నారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి గురించి మాట్లాడి సమయం వృథా చేసుకోను అన్నారు. గోరికొత్తపల్లి నుంచి తిట్టడానికి క్యూ న్యూస్ ఫేక్ వీడియోల గురించి మీడియా కంపనీలు పెట్టే వ్యక్తుల గురించి మాట్లాడతాడు మల్లన్న అన్నారు. అమరవీరుల శవాలు మోశాను. కాంగ్రెస్ ఏం మొహం పెట్టుకొని వస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి నైతిక హక్కు లేదన్నారు. పట్టభద్రుల కోసం మొదటి సంతకం ఎక్కడ ఉందని.. రుణమాఫీ వచ్చినా.. బోనస్ వచ్చిందా, పింఛన్ వచ్చిందా.. విద్యార్థులకు చేయూత ఎక్కడ.. రూ. 5 లక్షలు ప్రభుత్వం నుంచి డబ్బులు పంపడానికి ఆదేశాలు లేవట అన్నారు. ఆరు నెలల నయవంచక పాలనకు జరుగుతున్న పోరాటం ఇది అన్నారు. సమస్యల గురించి పోరాడే వ్యక్తి రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి జయంతి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ములుగు రోడ్డులో గల వాసవి మాత దేవాలయంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 6 గంటలకు అమ్మవారికి 108 కళాశాలతో అభిషేకం, అనంతరం మహిళా మణులచే శ్రీ లలితా సహస్ర పారాయణం కుంకుమ పూజలు నిర్వహించారు. దేవాలయం పక్షాన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు ఆధ్వర్యంలో పెనుగొండ శ్రీ వాసవి మాత దర్శనంకు వెళ్లి వచ్చిన 1500 మందికి వాసవి రత్న అవార్డుతో సత్కారం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, దేవాలయం చైర్మన్ తాటికొండ సత్యనారాయణ, వాసవి మాత దర్శన్ ప్రోగ్రామ్ కన్వీనర్లు మల్యాల వీర మల్లయ్య, అంచురి శ్రీనివాస్, గన్ను సంపత్ కుమార్, కంభంపాటి రమణయ్య, గాదేవా సుదేవ్, బోనగిరి రాజన్న, లావణ్య, ప్రవీణ, రమాదేవి, శ్రీలత, మంజుల, మౌనిక, పూజ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** 2024/25 విద్యా సంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి డీఎస్ వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ, పాలకుర్తి, పర్వతగిరి, మూడు చెక్కలపల్లిలకు చెందిన వారు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలికల కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో సీట్లకు గాను గిరిజన, గిరిజనేతర బాలికల నుండి కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందే బాలికలు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలుర) జూనియర్ కళాశాల యాకూబ్ పుర వరంగల్ నందు ఈనెల 25వ తేదీన కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు. వారు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకుని అడ్మిషన్ పొందాలన్నారు.

మిగతా వివరాలకు 91214 93278 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రాబోయే ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం లో నరేందర్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టబద్రుల ఎన్నికలల్లో ఈనెల 27 జరిగే ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని మండల యువతను పట్టభద్రులను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ కోరారు. యువత పట్టభద్రులు విద్యవేత్తలు ఆలోచన చేయలన్నారు. గ్రామ గ్రామన యూత్ కాంగ్రెస్ గ్రామ యువత ముందుకు రావలని పిలిపునిచ్చారు. ప్రజల కొరకు ప్రతీక్షణం ఆలోచించే మన మల్లన్నకు తోడుగా ఉండాలని కోరారు. మల్లన్న లాంటి విద్యావేత్త మేధావి సమాజానికి చాలా అవసరమని విద్య పట్ల విద్యార్థుల సమస్యల పట్ల నిరుద్యోగుల సమస్యలపైన ఉద్యోగ సంఘాల మేలు కొరకు కొట్లాడే సమర్థుడు మల్లన్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుర్సం రమేష్, గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం,బూర్గుల సతీష్, కస్ప ముకుందం, బిల్లాటి నరేష్, బేత వెంకటేష్, మల్యాల నరేష్, బంటు విశ్వనాదం, కృష్ణ మూర్తి, బేత శ్రీను, బత్తుల అరవింద్, చెట్టుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వాసవిమాత జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయిన వాసవిమాత జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు కన్నుల పండుగగా నిర్వహించారు. శనివారం అమ్మవారి పుట్టినరోజును పురస్కరించుకొని ఆర్యవైశ్యులు మండల కేంద్రంలోని వైశ్యభవనంకు చేరుకొని అమ్మవారి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెనుగొండలోని కుసుమశ్రేష్టికుసుమాంబ పుణ్యదంపతులకు జన్మించిన వాసవిమాత ఆర్యవైశ్యుల ఆత్మాభిమానాన్ని, త్యాగనిరతిని ప్రపంచానికి చాటి చెప్పిందని ఆర్యవైశ్యులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిమళ్ల కృష్ణమూర్తి, రేవూరి శ్రీనివాస్, బోనగిరి శ్రవణ్‌కుమార్, బెలిదె పూర్ణచందర్, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, పాలకుర్తి రాజన్న, బజ్జూరి చలమయ్య, దొడ్డ రాజ్ కుమార్, సురేష్, శ్రీధర్, శ్రీను, సతీష్, రవి, హరి, శంకర్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను అమలు చెస్తాం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు అమర్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలుపునకు పనిచేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రెండు లక్షల పైగా మెజారిటీతో నీలం మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

## జన హృదయ నెత కెసిఆర్

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ మండల యువ నేత పోల నవీన్ కుమార్ తెలిపారు. శనివారం రోజు మండల కేంద్రంలో నవీన్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు, వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన నాణ్యమైన విద్య లభిస్తుందని కస్తూర్బా పాఠశాల/ కళాశాల స్పెషల్ ఆఫీసర్ బుర్ర కవిత అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కస్తూర్బాలో ఎంపీసీ, బైపీసీ, ఇంగ్లీష్ మీడియం కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శైలజ, స్రవంతి, శ్రావణి, రజినీ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సేల్‌ఫోన్ అప్పగింత




**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి 40 వేల విలువగల సెల్ ఫోన్ పోయిందని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టిన ఎస్సై ప్రవీణ్ కుమార్ ఫోన్ చేదించి, శనివారం బాధితునికి అందజేశారు. దీంతో భాదితులు పోలీసుల పని తీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కబడ్డీ యూనియన్ జనరల్ సెక్రెటరీ రమేష్ అన్నారు. జిల్లా యువజన క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో పాపన్నపేట మండల పరిధిలోని యుసుఫ్‌పేటలో కబడ్డీ క్యాంప్ నిర్వహింస్తుమన్నారు. 14 సంవత్సరాల లోపు బాలురు మాత్రమే అవకాశం ఉందన్నారు. మే 31 వరకు క్రీడలు ఉంటాయన్నారు. ప్రస్తుతం 30 మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నమన్నారు. ఆసక్తిగల విద్యార్థులు యూసఫ్‌పేట క్రీడా మైదానానికి రావాలని వారు కోరారు.

# పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ మే 27 న జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట మండల పరిధిలో 1777 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ప్రతి ఓటరును కలిసి మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని కోరాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు అన్ని విధాలుగా న్యాయం చేకూరుతుందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మల్లన్న ఉంటాడు కాబట్టి అందరికి న్యాయం జరగాలంటే ఈ ఎన్నికల్లో మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే మల్లన్న గెలుపు ఖాయం అయిపోయింది కేవలం ఇప్పుడు భారీ మెజారిటీ కోసమే ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపిన కూడా ప్రభుత్వ అవినీతి ఆరాచకాలను వెలికి తీసి ప్రజల ముందు ఎండగట్టిన ప్రశ్నించే గొంతుక ఏదైనా ఉందంటే అది తీన్మార్ మల్లన్న మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ గుండెబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్,ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ ఆఫ్సర్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, చిదురాల కుమారస్వామి, షబ్బీర్, అన్వర్, మోటపోతుల శ్రీనివాస్, బంగారు సదానందం, బచ్చు గంగాధర్ రావు, చందు మల్లయ్య,పాక సుజాత, లింగం రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు తొలగనున్న అడ్డంకులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని త్వరలోనే మల్టీజోన్ 2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి తెలిపారు. శనివారం పీఆర్టీయూ టీఎస్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో 202324 సంవత్సరానికి గాను 10వ తరగతి విద్యార్థులకు అందించు ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, గౌరవ అతిథులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, ఎంఈవో భగవాన్, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 10/10 జీపీఏ సాధించిన అందరు విద్యార్థులను, మండల టాపర్స్‌ను, 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులను 170 మందిని ఘనంగా సన్మానించి ప్రతిభ పురస్కార అవార్డులు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, సోమరాజు, వెంకట రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/కమలాపూర్ :** వరి ధాన్యం కొనుగోలు అంశంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కొనుగోలు కేంద్రాలు తెరిచి నెల రోజులు గడిచిన ఇప్పటి వరకు కమలాపూర్ మండల కేంద్రంలో 30 శాతం మాత్రమే కొనుగోలు జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి విమర్శించారు. అకాల వర్షాలకు కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షాల వల్ల వడ్లు, మొక్కజొన్న (కల్లాల్లో) కొనుగోలు కేంద్రాలలో మొలకలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తేమ, తూకం, గన్ని సంచులతో కాలయాపన చేస్తుందని, దీని వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సిఎం కేసీఆర్ సాకులు చెప్పి ఫసల్ భీమా రైతులకు అందకుండా చేశారని ఈ ప్రభుత్వం అయినా అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

పంట నష్టపోయిన రైతులకు 30 వేలు అందజేసి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని హెచ్చరించారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి/ వరంగల్ సంగారెడ్డి ప్రతినిధి :** జూన్ 09న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రీజనల్ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఐడిఓసి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంగారెడ్డి జిలా కలెక్టర్ క్రాంతి వల్లూరు, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజిపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించారు. గ్రూప్ 01 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షకు రెండు రోజుల ముందే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోని గోడలపై ఎలాంటి మ్యాపులు, పట్టికలు, గడియారాలు, ఇతరత్రా లేకుండా చూడాలన్నారు. ప్రతి గదిలో సరైన లైటింగ్, ఫ్యాన్లు సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. దివ్యాంగులైన అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ ను కేటాయించాలని పరీక్ష కేంద్రం ఆవరణలో సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరుచుకోకుండా చూడాలని, 144 సెక్షన్ విధించి 100 మీటర్ల దూరం వరకు ఇతరులను రానివ్వకూడదని పేర్కొన్నారు. అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుందని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అనుసరించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడానికి సిబ్బంది నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి ఉదయం 09:30 నుండి అనుమతించాలని అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకొని రావాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ నింపడంలో అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

## రైతులకు భరోసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని దింతో రైతన్నలు ఆగం అవుతున్నారని రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అకాల వర్షాలు పడి రైతులు అతలాకుతులం అవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. కొనుగోలు కేంద్రాలకు లారీలు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, జిల్లాలో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులు కనపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొంటామని భరోసా ఇచ్చేవారు లేక రైతు పరేషాన్ లో ఉన్నాడని వారిని ప్రభుత్వం అదుకోవాలని సూచించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే మోసానికి నిదర్శనమని విమర్శించారు. రైతులు వరి నారుమళ్లు వేసే సమయం దగ్గర పడుతుందని, ఇప్పటి వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం ఏమిటని



పద్మా దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతు బందు దిక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు పడి రైతులు నష్టపోతుంటే మెదక్ ఎంఎల్ఎ రోహిత్ ఎక్కడ కనబడతలేడని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఎంఎల్ఎ కృషి చేయాలని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం చివరి గింజవరకు మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుందన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేశారని, రైతులకు మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో వెళ్లి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు అంజ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ జయరాజ్, నాయకులు ప్రభు రెడ్డి, సలాం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ బోనాల విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/కమలాపూర్ :** మండల కేంద్రంలోని గౌడ గీతా పారిశ్రామిక సహకార సంఘం కమలాపూర్ వారు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్ కోరారు. ఈనెల 19న కమలాపూర్ పోచమ్మ బోనాలు ఉదయం 7 గంటలకు గౌడ కులస్థులు అందరూ బోనాలతో కళ్ళు శాఖలు, కావడిలతో గౌడ బంధువులదరూ ఊరు పోచమ్మకు బోనాలు సమర్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 20,21న జరిగే ఎల్లమ్మ జోగు, బోనాల కార్యక్రమాన్ని గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఉపాధ్యక్షులు పబ్బు కొమురయ్య గౌడ్, కోశాధికారి బాలసాని రమేష్, సంఘం డైరెక్టర్లు తోడేటి సదానందం, జక్కు రాజ్ గౌడ్, పరకాల వీరస్వామి గౌడ్, దొనికల కుమారస్వామి గౌడ్, పబ్బు రాజ్ గౌడ్, మేడిపల్లి రాములు గౌడ్, పెరుమల్ల గోపాల్, గౌడ కులస్థులు, గౌడ బంధువులు అందరూ పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## యూనివర్సిటీలకు మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వైస్ చాన్స్‌లర్లను నియమించడం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటుచేసిన సందర్భంగా తెలంగాణలో అధిక జనాబా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను 2 యూనివర్సిటీల వీసీలుగా నియమించాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి చైర్మన్ పదవిని మాదిగలకే కెటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందన రవీందర్, రాజు, అల్వాల అనిల్‌కుమార్, బామండ్లపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** వాతావరణ శాఖ వచ్చే ఐదు రోజులు వరుసగా వానల కురుస్తాయనే సూచనలతో నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం వంగర పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడు ఇంకా కొనసాగుతుందని అందరు నిబంధనలు పాటించాలన్నారు. రానున్న కొద్దిరోజులు వర్షాల కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు రైతులు, ప్రజలు విద్యుత్ షాక్‌లు తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. వ్యవసాయ బావులు, ఇండ్ల వద్ద కరెంటు తీగలు సరిచేసుకోవాలని, రైతులు పశువులను సురక్షిత ప్రాంతాలలో ఉంచాలన్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో బయటకు వెళ్లవద్ధన్నారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లు ఖాళీ చేసి తమను తాము రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన రీతిక (24) అనే యువతి కనిపించకుండా పోయింది. శనివారం వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు యువతి అదృశ్యంపై వివరాలు వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈనెల 16న వంగర గ్రామంలోని ఆమె ఇంటి నుండి కనిపించకుండా పోయినట్లు తెలిపారు. యువతి ఆచూకీ తెలిసిన వారు వంగర పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించగలరని కోరారు. ఎస్ఐ నంబరు 8712685132, పోలీస్‌స్టేషన్ నంబరు 8712685016 తెలియజేయాలని సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జెడ్పిటిసి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంగా గత ఐదు రోజుల క్రితం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న గెరిగంటి ఎల్లయ్య కుటుంబాన్ని మండల జెడ్పిటిసి పందు విజయకుమార్ శనివారం రోజున ఆ కుటుంబాలను పరామర్శించారు. కల్వకుంట గ్రామానికి చెందిన జానపద కళాకారుడు వల్లపు స్వామి తండ్రి మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించాడు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు జాల పోచయ్య, పంజా బాబు, నీలం తిరుపతి, జిపి స్వామి, సిద్ధరామిరెడ్డి, బాబు, రాజు రెడ్డి, గేరిగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/కొహెడ :** అకాల వర్షాలతో వడ్లు తడిసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం అన్నారు.శనివారం కొహెడ మండలంలోని వడ్ల కొనుగోలు సెంటర్లకు వెళ్ళి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు ఎలాంటి కటింగ్ లేకుండా తడి ధాన్యం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి నష్టపోయిన రైతులను ఆదుకొని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి పిల్లి నర్సయ్య, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కక్కర్ల దామోదర్, వరుకోలు గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని రమేష్, అలెటి కిష్టారెడ్డి, సంతోష్, అరవింద్, అజయ్, పర్శరాములు, బత్తని శ్రీనివాస్, పవన్, కళ్యాణ్, మురళి, రామస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/కొడకండ్ల :** పట్టణంలోని ప్రముఖ ఫోటోగ్రాఫర్ రాపోలు మురళి కొద్దిరోజుల కిత్రం మృతిచెందగా శనివారం ఆయన దశదినకర్మ కార్యక్రమం నిర్వహించగా కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ మురళి కుటుంబానికి కాంగ్రెస్ పార్టి అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు మనోదైర్యం అందించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ గ్రామ పార్టి అధ్యక్షులు రవీందర్, సీనియర్ నాయకులు అబ్దుల్లా, మనోహర్, వలబోజు రమేష్, దేశగాని నాగరాజు, మాజీ సర్పంచ్ పసునూరి మధు, ఎండీ రఫిక్, ఉప్పలయ్య, సైదులు, మహిళ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## తాడిచెట్టు మీద పడి కూలీ మృతి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** తాడిచెట్టు మీద పడి కూలీ మృతిచెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన ఇరిగదిండ్ల లింగయ్య కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు .ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన వెలబోయిన యాదగిరి ఇంటి ముందున్న తాటిచెట్టును కట్ చేయడానికి మాట్లాడుకుని తీసుకెళ్లడం జరిగింది. ఇంటి యజమాని అయిన యాదగిరి తాటిచెట్టును కట్ చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాటిచెట్టు కాస్తా లింగయ్యపై పడి గాయాలు కాగా వెంటనే అతన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించే లోపే అతను మృతిచెందాడు. దీనిపై మృతుని భార్య ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాబోయే స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు గెలిచి తీరుతాం

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** భారత దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ, నిజాంపేట్ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. శనివారం మెదక్ పట్టణంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలా గెలువాలనే దానిపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజార్టీ తో గెలువడం ఖాయమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒక్కటై బీజేపీని ఓడించేందుకు తెరలేపారని విమర్శించారు. వారి ప్రలోభాలను ఎప్పటికప్పుడు కాషాయ సైనికులు తిప్పికొట్టారన్నారు. 400 పై చిలుకు స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని అయన జోస్యం చెప్పారు. పదేండ్ల లో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని అయన పేర్కొన్నారు. దేశం సుబిక్షంగా ఉండాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మలేరన్నారు. మెజార్టీ ప్రజలు బీజేపీ కు ఓటేశారని, తెలంగాణ లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల కోసం నాయకులను, క్యాడర్ ను సమయాత్తం చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి వచ్చిన స్పందన చూశాక స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హమిలు అమలుచేయాలనీ అయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున



ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా కో కోశాధికారి కల్కి నాగరాజు, బిజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు ఉదయ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకోజీ రాజు,ఆకుల రాము, రామాయంపేట మండల మాజీ అధ్యక్షులు రమేష్, మెదక్ మండల మాజీ అధ్యక్షులు జనార్దన్, పట్టణ మాజీ అధ్యక్షులు లోకేష్, జిల్లా నాయకులు అంకం శ్రీనివాస్, ఉపేందర్, మనోహర్, రాజేందర్, భరత్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## నరకాన్ని తలపిస్తున్న నస్కల్ రోడ్డు

### నస్కల్ రోడ్డుకు డాంబర్ రోడ్డు వేసేది ఎప్పుడు ?

### నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రం నుండి నస్కల్, రాంపూర్, నందగోకుల్, చల్మెడ, గ్రామాల మీదుగా బీటీ రోడ్డు వేయాలని గత రాష్ట్ర ప్రభుత్వము 18 కిలోమీటర్ల గాను 65 కోట్ల రూపాయలను మంజూరు చేసిన విషయము అందరికీ తెలిసిన విషయమే గత సంవత్సరం 2023 మార్చి నెల సేవాలాల్ జయంతి రోజున కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పనులు నేటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించడం లేదు అనే చందంగా వ్యవహారం తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. నాలుగు గ్రామాల ప్రజలు నిత్యము మండల కేంద్రానికి వ్యాపార నిమిత్తము ఆస్పత్రుల లో రోగులు చూపించుకోవడం కోసం, అత్యవసరానికి అంబులెన్స్ కూడా రాని దుస్థితి గ్రామాల నుండి తాహసిల్దార్ కార్యాలయాల ఎంపీడీవో కార్యాలయంపని మీద వస్తూ ఉంటారు. అలాగే సరుకుల కోసం సిద్దిపేటకు మెదక్ కు హైదరాబాద్కు వెళ్తుంటారు. కంకర రోడ్డుపైన ప్రయాణం చేయబట్టి దాదాపు 18 నెలలు అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంకర రోడ్డు వెంబడి ప్రయాణం చేయాలంటే ప్రజలు వాహనదారులు జంకుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెంబడి ప్రయాణం చేసేటప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరిగిన దానికి పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ వహించాల్సి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు కూడా పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బంధువు అవడం వలనే రోడ్డు పనులు ఆలస్యంగా చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నస్కల్ కంకర రోడ్డును బీటీ రోడ్డు చేయాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా పాలన అధికారి కలెక్టరైన స్పందించి నాలుగు గ్రామాలకు రోడ్డు ను తీరుస్తారని ఆశిస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న140 క్వింటాళ్ల రేషన్ బియ్యం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** వరంగల్ నుండి సిద్దిపేట మీదుగా డిసిఎంలో అక్రమంగా రవాణా చేస్తున్న 140 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యంను హైదరాబాద్ తరలిస్తుండగా సిద్దిపేట టాస్క్ఫోర్స్,సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు సంయుక్తంగా కలిసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిసిఎం నెంబర్ TS05UB1232 గల వాహనంలో వరంగల్ నుండి సిద్దిపేట మీదుగా హైదరాబాద్కు 140 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యంను రవాణా చేస్తుండగా త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్రహదారిపై వెళ్ళుచుండగా నమ్మదగిన సమాచారంతో సిద్దిపేట టాస్క్ఫోర్స్,సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు సంయుక్తంగా కలిసి పట్టుకున్నామని తెలిపారు. నిందితులు గద్దల రవివర్మ తండ్రి శ్రీనివాస్ గ్రామం శాలపల్లి,హుజురాబాదు మండలం. నాగరాజు,తిరుపతి,శ్రీను మరోఇద్దరు కలిసి సిద్దిపేట చుట్టుపక్కల గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు అమ్ముదామని వెళుచుండగా పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక,పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచిన,చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## చినుకు పడితే చాలు కంచనపల్లి రోడ్డు అంతా జలమయం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** చినుకుపడితే చాలు మండల కేంద్రంలోని కంచనపల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డు జలమయంగా తయారై వాహనదారులు ఇబ్బందులు పడుతూ, ప్రమాదాలకు గురవుతున్నా కూడా ఏ ఒక్క అధికారి గానీ, ప్రజాప్రతినిధిగానీ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరు పట్ల స్థానికులు, వాహనదారులు తిట్ల పురాణం అందుకుంటున్నారు. నిత్యం మండల కేంద్రంలోని ఇదే రోడ్డుపై నుండి వందలాది మంది ప్రజలు వారి అవసరాల కోసం నిత్యం ఈ దారిగుండానే ప్రయాణం చేస్తుంటారు. ఎపుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా కూడా అటు ఆర్ అండ్ బీ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులకు గానీ ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించకపోవడం వల్ల వారికి ఎంత శ్రద్ధ ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ సమస్యపై మండల కేంద్రానికి చెందిన కొందరు సామాజిక కార్యకర్తలు జనగామ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా కూడా అధికారుల తీరులో చలనం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై దృష్టి సారించి స్థానికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య పట్ల పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైబవంగా కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మల్హార్ :** మండల కేంద్రమైన తాడిచెర్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్య వైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు అంగరంగవైభవంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలమాల వేసి వేదం మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, పేదలకు పండ్లు, స్విట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య, వాసవి క్లబ్ నాయకులు కుక్కడపు అశోక్, రేపాల దనేంజయులు, రేపాల హరీష్, కుక్కడపు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఓల్లాల రమేష్, ప్రసాద్, నాగరాజు, కోడీమ్యాల భాస్కర్, శివ భక్తులు పాల్గొన్నారు.

## కుస్తీ పోటీలు



**ప్రజాపక్షం/రేగోడ్ :** తెలంగాణలో మెదక్ జిల్లా రేగోడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 74 వ వార్షికోత్సవాల్లో భాగంగా ఉదయం రథోత్సవాన్ని, సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలో కర్ణాటక మహారాష్ట్ర నుండి సైతం మల్ల యోధులు కుస్తీపడ్డారు. కుస్తీ పోటీలు పోలీస్ కృష్ణ ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించిన కుస్తీ పోటీలకు సినీనటి జ్యోతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం విజేతలకు 11 తులాల మరియు ఐదు తులాల వెండి కంకణాలను బహుమతులుగా అందజేశారు. అంతకుముందు ఆమె మఠంలో స్వామివారి దర్శనం అనంతరం అమ్మవారి చీరను పూజారి శివకుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ చోటుమియా, ఎంపీటీసీ నర్సింలు, పోలీస్ వీరన్న, రాధకిషన్అంజిబాబు, సంగమేశ్వర్, శంకర్ గౌడ్, షఫీ ,అఖిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..



**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఆరెక్షత్రియుల ఆధ్వర్యంలో శనివారం ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహన్ని ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని ఆరెక్షత్రియులు పాల్గొన్నారు.